ప్రత్యేకాలంకరణలో శంభులింగేశ్వరుడు

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు

మేళ్లచెర్వు, డిసెంబర్ 4 : స్థానిక స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వేకువజామున మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ స్వామిని విశేషంగా అలంకరించారు. టీటీడీ బోర్డు సభ్యుడు సాముల రాంరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం దాతల ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కార్మికులపై కేంద్ర విధానాలు సరికావు

● సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్

గరిడేపల్లి, డిసెంబర్ 4 : కార్మికులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సరికావని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం సవరణల పేరుతో కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చడం దారుణమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కల్యాణతంతు జరిపిస్తున్న అర్చకులు

శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, డిసెంబర్ 4 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు సోమవారం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా స్వామి, అమ్మవార్లను పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి విజయ్‌కుమార్, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మల్లన్న కోసం కష్టపడ్డ కార్యకర్తలకు కృతజ్ఞతలు

రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్

మునగాల, డిసెంబర్ 4 : బీఆర్ఎస్ కోదాడ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకోవడంతో తమ పార్టీ అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చిందన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటికీ గ్రామ స్థాయిలో పార్టీ నాయకత్వం, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దన్నారు. మల్లన్న ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటారన్నారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి , ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్, పీఏసీఎస్ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరి సీతారాములు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వీరంరెడ్డి లింగారెడ్డి, కొంపెల్లి వీరబాబు, ఏనుగుల నాగేశ్వర్‌రావు, సైదా, నవీన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సుంకర అజయ్‌కుమార్

మునగాల, నడిగూడెం మండలాల్లో మోస్తరు వర్షం

మునగాల / నడిగూడెం, డిసెంబర్ 4 : అల్పపీడన ద్రోణి ప్రభావంతో మునగాల మండలంలో సోమవారం మోస్తరు వర్షం కురిసింది. దీంతో ధాన్యం ఆరబోసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నడిగూడెం మండల వ్యాప్తంగా మోస్తరు వర్షం కురిసింది. చిరుజల్లులతో ధాన్యం ఆరబోసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం తడవకుండా అన్నదాతలు వాటిపై పట్టాలు కప్పారు.

మునగాల : ధాన్యం తడవకుండా రాశులపై పట్టాలు కప్పిన రైతులు

అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న
మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీషాలక్ష్మీనారాయణ

కోదాడ టౌన్, డిసెంబర్ 4 :అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ కోరారు. పట్టణంలోని 3వ వార్డులో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను సోమవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. ఎలక్షన్ కోడ్‌తో ఆగిపోయిన అభివృద్ధి పనులు వేగం చేసి పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సామినేని నరేశ్, మున్సిపల్ ఏఈ అంజలి, తనీశ్ పాల్గొన్నారు.

సత్యనారాయణ స్వామి వత్రాల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా సత్యనారాయణ స్వామి వత్రాలు

నేరేడుచర్ల, డిసెంబర్ 4 : కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శివాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వత్రాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వర్‌రావు విలేకరులకు తెలిపారు. ఆలయ పూజారి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వత్రాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. దీంతో పాటు కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, మాధవి, సత్యనారాయణ పాల్గొన్నారు.

'రక్షణ కల్పించాలని పోలీసులకు వినతి'

హుజూర్‌నగర్, డిసెంబర్ 4 : తనపైన దాడికి యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని సాయిబాబా థియేటర్ సమీపంలో నిర్వహిస్తున్న శానిటరీ దుకాణం వద్దకు కాంగ్రెస్ పార్టీ 7వార్డు కౌన్సిలర్ భర్త వేముల నాగరాజు అనుచరులు వచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో శానంపూడి సైదిరెడ్డి తరుపున ప్రచారం చేశానని అక్కసుతో దాడికి యత్నించి నానా బూతులు తిడుతూ చంపేస్తామని బెదిరించారన్నారు. వారి నుంచి తనకు ప్రాణహాని ఉన్నందున రక్షణ కల్పించాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
COMMERCIAL PLOT MAIN ROAD 12X60 PEDDAVOORA (HLIYA TO 14 KM) NALGONDA DIST.
CON : 9247272429.
NLG-

వధువు కావలెను
అమ్మాయి కావలెను: 1వ అన్ని కులాలు, కోమట్ల అబ్బాయి 35 M.Sc., M.Ed ప్రైవేటు లెక్చరర్ రోజు 700, ఆస్తి 30 లక్షలు, నల్లగొండ. 9121325068.
NLG-

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు మరియు మీ విలువైన సూచనలు మరియు మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777100 | హుజూర్‌నగర్ : 9182777630

పెద్దవూర : బట్టుగూడెంలో కార్తిక మాస
పూజల్లో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

మాల్ : గొడకొండ్లలో పడి పూజ చేస్తున్న అయ్యప్ప మాలధారులు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

పెద్దవూర, డిసెంబర్4: మండలంలోని బట్టుగూడెం గ్రామంలోని శివాలయంలో ఘనంగా కార్తిక సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధికసంఖ్యలో పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తలకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

మాలధారులకు అన్నదానం

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని సీతారామ చంద్రమౌళీశ్వర ఆలయంలోని అయ్యప్ప, అంజనేయ స్వామి అలయాల్లో సోమవారం అయ్యప్ప మాలధారులకు ఎమిరెడ్డి వెంకట్‌రెడ్డి–రాధ, అంజనేయ మాలధారులకు గంజి మల్లేష్, గంజి భాస్కర్ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతలను మాలధారులు శాలువాతో సన్మానించారు. గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మయ్య, వర్క పాండు, గౌర్య నాయక్, ముడావత్ శంకర్, అయ్యప్ప, ఆంజనేయ మాలధారులు పాల్గొన్నారు.

గొడకొండ్లలో అయ్యప్ప పడి పూజ

మాల్: చింతపల్లి మండలంలోని గొడకొండ్లలో సోమవారం గురుస్వామి మ హేందర్, తంత్రిక గురుస్వామి చంద్‌నాయర్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూ జ నిర్వహించారు. మాలధారుల భజనలతో ఆ ప్రాంతం మార్మోగిపోయిం ది. మాలధారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జగతయ్యచారి, మట్టయాదయ్యగౌడ్, ప్రవీణ్, జంగయ్య, పరమేష్, వెంకటేష్, లక్ష్మణ్ ఉన్నారు.